నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 19 జూన్ 2024 9 పేజీలు



# స్మార్ట్ సిటీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- డంప్ యార్డు శాశ్వత పరిష్కార మార్గం
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

2 లో

## అమ్మకానికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు

- దళారుల కనుసన్నల్లో ఉద్యోగాల భర్తీ
- ఏజెన్సీ పరిధిలోని కొందరి సహకారం
- మహిళా ఉద్యోగులకు తప్పని వేధింపులు
- వివాదాలమయంగా జగిత్యాల మాత శిశు ఆరోగ్య కేంద్రం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల మాత శిశు ఆరోగ్య కేంద్రం వివాదాలకు నిలయంగా మారింది. ఆసుపత్రి పరిధిలో సెక్యూరిటీ, పేషెంట్ కేర్, స్వీపర్లను సప్లై చేస్తే ఓ ఏజెన్సీలో పనిచేసే కొందరు ఉద్యోగులు సిబ్బంది నియామకాల కొరకు దళారులను ఏర్పాటు చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా డబ్బులు దండుకుని నియామకాలు చేపడుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయం ఏజెన్సీ కాంట్రాక్టర్ వరకు చేరకుండా (మిగతా 2లో)



## రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

- కేంద్ర మంత్రి సోమన్న

**సూర్య, జమ్మికుంట:**

రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి సోమన్న అన్నారు. జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో 17వ పిఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం వర్చువల్ గా నిర్వహించారు. ఇందులో పాల్గొన్న కేంద్ర జల శక్తి, రైల్వే సహాయ మంత్రి సొమన్న మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా (మిగతా 2లో)



## ఆశల పల్లకిలో హస్తం నేతలు

- నామినేటెడ్ పదవుల కోసం కోరుట్ల నియోజకవర్గ నేతల ఆరాటం

**సూర్య -కోరుట్ల**

ఆశల పల్లకిలో హస్తమునేతలు ఊరేగుతున్నారు. పది సంవత్సరాలుగా పదవులు లేక డీలపడిన నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో మాకు మంచి రోజులు వచ్చాయి త్వరలోనే మాకందరికీ పదవులు వస్తాయన్న కొత్త ఆశతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీకి అండగా నిలిచిన ప్రజల తరపున పోరాటం చేసిన నేతలతో పాటు పలువురు పార్టీ నాయకులు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. గత శాసనసభ ఎన్నికలలో కోరుట్ల నియోజకవర్గంలో టికెట్ను ఆశించి బంగపడిన నేతలతో పాటు పార్టీ అభ్యర్థుల కోసం కష్టపడి పని చేసిన నాయకులకు నామినేటెడ్ పదవు లలో ప్రాముఖ్యత దక్కనుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి ఆరు నెలలు కావడంతో కాంగ్రెస్ పార్టీలో నాయకులు నూతన ఉత్సాహం తో ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహ కలిగించింది. నియోజకవర్గంలో గత ఎన్నికలలో టికెట్ కోసం పోటీలో ఉన్న నేతల కు తప్పకుండా నామినేటెడ్ పోస్టులు ఉంటాయని కార్యకర్తలు ఎంతగానో (మిగతా 2లో)



## నేడు కరీంనగర్‌కు బండి సంజయ్ రాక

- కేంద్ర మంత్రి హోదాలో తొలిసారిగా విచ్చేస్తున్న బండి సంజయ్
- నాలుగు రోజులు నియోజక వర్గంలో పర్యటన
- ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమైన పార్టీ శ్రేణులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో...



# నేడు కరీంనగర్ కు బండి సంజయ్ రాక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు (బుదవారం) కరీంనగర్ వస్తున్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి కరీంనగర్ విచ్చేస్తున్న బండి సంజయ్ కుమర్ కు ఘన స్వాగతం పలికేందుకు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని బీజేపీ శ్రేణులు సిద్దమయ్యాయి.

**తొలిరోజు "బండి" షెడ్యూల్ వివరాలు...**

తొలిరోజు ఉదయం 9 గంటలకు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని శనిగరం వద్దకు చేరుకుంటారు. అక్కడ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకుతారు. అనంతరం వారితో కలిసి కరీంనగర్ చేరుకుని నేరుగా మహాశక్తి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం చైతన్యపురిలోని తన నివాసానికి వెళ్లి మాతృమూర్తి ఆశీస్సులు తీసుకుంటారు. అక్కడి నుండి నేరుగా కొండగట్టు బయలుదేరి వెళతారు. కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తనను కలిసేందుకు వచ్చిన చొప్పదండి నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో గడుపుతారు. అనంతరం నల్లగొండ లక్ష్మీనరసిం హస్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు ఆ తరువాత సాయంత్రం 4 గంటలకు వేములవాడ శ్రీరాజశ్రీరాజేశ్వర ఆలయానికి విచ్చేస్తారు. ఎములాడ రాజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలను కలిసి ముచ్చటిస్తారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు సిరిసిల్ల నియోజక కేంద్రానికి వెళతారు. పట్టణంలోని మార్కండేయ దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించడంతోపాటు తనను కలిసేందుకు వచ్చిన సిరిసిల్ల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటారు. ఆ తరువాత నేరుగా కరీంనగర్ బయలుదేరి వెళతారు. మరుసటి రోజు( ఈనెల 20) మధ్యాహ్నం వరకు కరీంనగర్ లో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం



హైదరాబాద్ వెళ్లి కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈనెల 21న బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని మానకొండూరు, హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. ఆయా నియోజకవర్గాల్లోని ప్రసిద్ది చెందిన దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దీంతోపాటు ఆయా నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలను కలుస్తారు. తిరిగి రాత్రి కరీంనగర్ చేరుకుంటారు. అనంతరం ఈనెల 22న కరీంనగర్ పట్టణంలోని శివాలయం, రామేశ్వరాలయం, భగత్ నగర్ అయ్యప్ప ఆలయాలను సందర్శించడంతోపాటు స్థానికంగా పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈనెల 24 నుండి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 23న ఢిల్లీ పయనమమవుతారు.

# స్మార్ట్ సిటీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కార్పొరేషన్ లో చేపట్టిన స్మార్ట్ సిటీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆదేశించారు. పారదర్శకంగా, జవాబు దారీ తనంతో పని చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని సూచించారు.మంగళవారం కలెక్టో ంట్ కాన్ఫరెన్స్ హాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ముని ్సపల్ అధికారులు హాజరయ్యారు. స్మార్ట్ సిటీ పనులు, శానిటేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, పను ్నల వసూలు, తాగునీటి సరఫరా, పలు అంశాలపై మంత్రి రివ్యూ చేశారు. ఒక్కొక్క శాఖపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొన్నిచోట్ల స్మార్ట్ సిటీ పనులపై అదనపు కలెక్టర్ నేతృత్వంలో విజిలెన్స్ విచారణ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. డంప్ యార్డు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కార మార్గం అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఏండ్ల నాటి నుంచి ఈ సమస్య ఉత్పన్నం అవుతున్నదని దీనికి పరిష్కార మార్గం చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి వివరాలు సేకరిం చాలని సూచించారు. అదేవిధంగా సొంత జాగాలో అనుమతి లేకుండా భవన నిర్మాణాలు చేపట్టిన వివరాలు సేకరించాలని ఆదేశించారు. వీటిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా చేపట్టే నిర్మాణాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. టౌన్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఏదైనా తప్పు జరిగితే మీరే బాధ్యులు అవుతారని హెచ్చరించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో సమ స్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అన్నారు ప్రజాధనాన్ని వృధా చేయవద్దని ప్రతి పనిని నాణ్యత ొతో చేపట్టాలని, ప్రజలకు ప్రయోజనం కలిగేలా చూడాలని సూచించారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత క్రమ పద్ధతిలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని పేర్కొన్నారు. పనులు పూర్తి చేయని వారికి బిల్లులు చెల్లించే పద్ధతికి స్వస్తి పలకాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పెద్దపెద్ద సంస్థలు, మాల్స్ నిర్వాహకుల నుంచి ఎప్పటికప్పుడు పన్నులు వసూలు చేయాలని తెలిపారు. జనరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులపై అధికారులు రీ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ పనులను వేగవంతంగా చేపట్టి సత్వరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 73 శాతం పనులు కంప్లీట్ అయ్యాయని తెలిపారు. స్మార్ట్ సిటీ లో భాగంగా 22 వైఫై హాట్స్పాట్ కేంద్రాలు ఏర్పాటు చేశారని, ప్రజలు ఉపయోగించుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వన్ టౌన్ ఎదురుగా మాజీ ఎంపీ జువ్వాడి చొక్కా రావు విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతివారం కార్పొరేషన్ సంబంధించిన ప్రతి విభాగంపై సమీక్ష నిర్వపి ాంచాలని ఆదేశించారు. దీనివల్ల మున్సిపల్ కార్పొరేషన్ లో పాలనపై జవాబుదారీ తనం పెరుగ ుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు పనితీరును మరింత మెరుగుపరు చుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు మేమున్నామని భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. స్వసక్తి మహిళలను కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశల పల్లకిలో హస్తం నేతలు....

(మొదటి పేజీ తరువాయి)

ఎదురుచూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం జువ్వాడి నరసింగరావు, కల్వ కుంట్ల సుజిత్ రావు, కొమిరెడ్డి కరంచంద్ లు పోటీ పడగా చివరకు జువ్వాడి నరసింహారావుకే కాంగ్రెస్ అధిష్టానంటికెట్ కేటాయించింది .టికెట్ రేసులో ఉన్నా సుజిత్ రావు, కొమిరెడ్డి కరంచంద్ లకు ప్రభుత్వం ఏర్పడ్డాక నామినేటెడ్ పదవులు ఇస్తామని అధిష్టానం హామీ ఇవ్వడంతో వారు జువ్వాడి నరసింగరావుకు తమ సంపూర్ణ మద్దతును తెలిపి ఆయనకు అండగా నిలిచారు. పార్లమెంట్ ఎన్నికలు కూడా పూర్తి కావడంతో నియోజకవర్గంలోనే కీలక నేతలు రాష్ట్రస్థాయిలో నియమించే నామినేటెడ్ పదవులు తమకే దక్కుతాయని తమ సన్నిహితులతో వారు తెలు పడంతో తమ నాయకునికి కీలకమైన నామి నేటెడ్ పదవులు రానున్నాయని ఎదురు చూస్తు న్నారు. నియోజకవర్గంలో ముగ్గురు కీలక నేత లతో పాటు కోరుట్ల పట్టణానికి చెందిన సర్వీసుల గంగారెడ్డి మనవడైనా మామిడి సిద్ధార్థ రెడ్డి కూడా నామినేటెడ్ పదవి వస్తాదని ఆశతో ఉన్నా రు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవ ొరాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కల్వకుం ట్లసుజిత్ రావు అత్యంత సన్నిహితుడు కావడంతో తమ నేతకు కీలక పదవి దక్కుతుందని ఆయన సహచ ారులు చెబుతున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కొవి ంరెడ్డి రాములు తనయుడైన కొమిరెడ్డి కారా ంచెందుకు రాష్ట్ర మంత్రివర్గంలోనే కీలక నేతల సహకారం ఉన్నదని తమ నాయకునికి కీలక పదవి దక్కుతుందని ఆయన సన్నిహితులు అంటు న్నారు. గత ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన జువ్వాడి నరసింగరావుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సన్నితుడు కావడం వల్ల తమ నేతకు రాష్ట్రంలో ఎమ్మెల్సీ లేదా కీలకమైన టువంటి నామినేటెడ్ పదవిని ముఖ్యమంత్రి అప్పగిం చనున్నట్లు తమ సన్నిహిత వర్గాలు చెబుత ున్నాయి .వీరితోపాటు కోరుట్ల పట్టణానికి చెందిన సర్వీసుల గంగారెడ్డి మనవడు అయి నటువంటి మామిడి సిద్ధార్థ రెడ్డి కి రాష్ట్ర మంత్రు లు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ అండ ొదండలు ఉన్నాయని తనకు నామినేటెడ్ పదవి దక్కుతు ందని కోరుట్ల లో తన అనుచరులు చెబు తు న్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన జేఎన్ వెంకట్ ,చెన్న మనేని శ్రీనివాసరావు , మెట్పల్లి జెడ్పిటిసి భర్త తాటి పెల్లి శ్రీనివాస్ రెడ్డి కూడా తమకున్న పలుకుబడితో నామినేటెడ్ పదవులను దక్కిం చుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తు న్నారు. ఈ నామినేటెడ్ పదవుల భర్తీలో ఎవరికి రాష్ట్ర నాయకత్వం సముచిత న్యాయం కల్పిస్తారు అని నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న రైతులను ఆదుకోవడానికి ప్రారంభించిన పిఎం కిసాన్ యోజన రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందన్నారు. ఇప్పటి వరకు 16 విడతలుగా, రైతులకు సహాయం అందించామని, తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, ఎరువుల కోసం కోట్లాది రూపాయల సబ్సిడీని అందిస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నదని తెలిపారు. ఈ సమావేశంలో హుజురాబాద్ శాసనసభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్ పాతకాల రమేశ్, హుజురాబాద్ ఆర్డీఓ బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కె.వి.కె కార్యదర్శి శాస్త్రవేత్తలు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# అమ్మకానికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

"తగిన" జాగ్రత్తలు కూడా చేపడతారని ప్రచారం జరుగుతుంది. అంతేక ాకుండా ఏజెన్సీలో కీలక బాధ్యతలు చూసే ఓ ఉద్యోగి మహిళా ఉద్యోగ ులను వేధింపులకు పాల్పడుతుంటాడని తెలిసింది. మహిళా ఉద్యోగుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తాడని, మహిళా ఉద్యోగుల్లో కొందరిని గదిలోకి పిలిపించుకొని గంటల తరబడి వారితో ముచ్చటి స్తుంటాడని పలువురు ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ఇతని మాటకు ఎదురు చెప్తే వారిపై లేనిపోని నిందలు మోపి ఉద్యోగాల నుంచి తొలగిస్తుంటాడని ఆసుపత్రిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. కొద్ది నెలల క్రితం ఆస్పత్రిలో పనిచేసే ఓ స్టాఫ్ నర్స్ తమ సమీప బంధువుకు ఉద్యోగం కోసం ఏజెన్సీ నిర్వాహకులను కోరమని చేసిన ప్రయత్నంలో జగిత్యాల రూరల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన దళారి ఉద్యోగం కోసం రూ. 65000 తీసుకున్నట్టు ఆరోపణ వెలువెత్తుతున్నాయి. సదరు వ్యక్తి ఉద్యోగంలో చేరిన మూడు నెలల తర్వాత ఈ విషయం బయటకు పొక్కడంతో దళారిని కాపాడటం కోసం తన వ్యవహారం తెలిసిన ఓ మహిళా ఉద్యోగిని ఈ సంఘటనలో బాధ్యురాలిని చేస్తూ ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిసింది. దళారి ద్వారా ఉద్యోగం పొందిన వ్యక్తిని, వివిధ కారణాలతో మరో ఇద్దరిని ఉద్యోగం నుండి తొలగించారని సమాచారం. అయితే దళారికి డబ్బులిచ్చి ఉద్యోగంలో చేరినట్టు ఆరోపణలు ఎదుర్కొం టున్న వ్యక్తిని మళ్ళీ ఉద్యోగంలోకి తీసుకుంటున్నట్టు తెలిసింది. కాగా అవినీతి ఆరోపణలతో తొలగించబడ్డ ఇద్దరు ఉద్యోగుల్లో ఒకరిని ఉద్యోగం లోకి తీసుకుని మరొకరికి అవకాశం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇదిలా ఉండగా ఏజెన్సీ బాధ్యతలు చూసే వ్యక్తి తాను చెప్పినట్టు వినే సిబ్బంది విధుల్లో ఉన్నా లేకున్నా హాజరు వేస్తాడని, వారికి "ముఖ్యమైన" స్థలంలో విధులు కేటాయిస్తాడని ఆరోపణలు ఉన్నాయి. గతంలో కొందరు ఉద్యోగులు కొద్ది నెలలు సెలవులపై వెళితే ఆ ఉద్యోగుల వద్ద డబ్బులు తీసుకుని పూర్తి జీతం చెల్లించాడని, తద్వారా ఏజెన్సీ కాంట్రాక్టర్ కు నష్టం కలిగే విధంగా వ్యవహరించాడని సమాచారం. ఇక్కడి వైద్యులు, ఇతర సిబ్బంది రోగులను పరీక్షించడంలో తలమునకలై ఉంటే ఆసుపత్రికి సిబ్బందిని సప్లై చేసే ఏజెన్సీలో పనిచేసే కొందరు ఉద్యోగుల వల్ల మాతా శిశు ఆసుపత్రి వివాదాలకు నిలయంగా మారుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మాతా శిశు ఆసుపత్రిలో సిబ్బందిని సప్లై చేసే ఏజెన్సీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, అదేవిధంగా మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

# మీసేవ, ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో మీసేవ, ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని బిజెపి రామగిరి మండల అద్యక్షులు మోలుమూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకే ఒక ఆధార్ సెంటర్ ఉన్నదని, రామగిరి మండలం లో జనాబాలో, విస్తీర్ణం లో చాలా పెద్దది అని, రామగిరి మండల ప్రజలు ఆధార్ అప్డేట్, మార్పులు చేర్పులు మరియు మొబైల్ నెంబర్ లింక్ వంటి పనులు చేసుకోవడానికి ఆధార్ సెంటర్ కి వెళితే అక్కడ లైన్ లో నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఒక్కోసారి టోకెన్ తీసుకొని ఒకటి రెండు రోజులు వేచి చూడాల్సి వస్తుందని అన్నారు. అత్యవసరం ఉన్న వారు మంథని, కమాన్పూర్, గోదావరిఖని కి కూడా వెళ్తున్నారని అన్నారు. దీనివల్ల వృద్ధులు, నిరక్షరాస్యులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున రామగిరి మండలంలో అదనగా ఒకటి లేదా రెండు ఆధార్ సెంటర్ లను మరియు మీ సేవ కేంద్రాలని కూడా ఏర్పాటు చేయవలసిందిగా రామగిరి మండల తహశీల్దార్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ నీహారిక, సెంటినరీ కాలనీ పట్టణ అద్యక్షులు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, కందుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ,ఆయాలకు 18వేల వేతనం ఇవ్వాలి

**- రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, ఆయాలకు 5 లక్షలు చెల్లించాలి**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అంగన్వాడి, ఆయాల సమస్యలు వెంటనే పరిష్క రించాలని కోరుతూ మంగళవారం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ రూరల్ సిడిపిఓ సబితకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య మాట్లాడు తూ ప్రభుత్వం అంగన్వాడి ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కు సంబంధించి 2023లో సెప్టెంబర్ నెలలో జీవో నెంబర్ 10 ని విడుదల చేసిందని ఈ జీవ ప్రకారం అంగన్వాడీ టీచర్లకు 1 లక్ష ఆయాలకు 50 వేలు బెనిఫిట్ ఇవ్వాలని ఆదేశిం చారని ఈ జీవో కు వ్యతిరేకంగా 24 రోజులపాటు సమ్మె నిర్వహించడం జరిగిందని సమ్మె కాలంలో కాంగ్రెస్ నాయకులు దీక్షల వద్దకు వచ్చి సంఘీభా వం తెలిపినారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఈ యొక్క జీవోను జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారని దీనిని ప్రభుత్వం పునరాలోచించి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు 10 లక్షలు ఐదు లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతోపాటు ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం టీచర్లకు ఆయాలకు 18వేల వేతనం చెల్లించాలని కోరారు. గతంలో చేసిన 24 రోజుల సమ్మె కాలపు వేతనం కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వెబ్సైట్లో అంగన్వాడీ టీచర్లను ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపెడుతున్నారని ఇలా చూపెట్టడం ద్వారా వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ వేతనం పొందుతున్న వీరిని ప్రభుత్వ వెబ్సైట్లో సవరణ చేసి ప్రభుత్వ పథకాల అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 60 సంవత్సరాల లోపు ఉన్న వారిని వాలంటరీ రిటైర్మెంట్‌కి అనుమతించాలని, అంగన్వాడి టీచర్ల ఆయాల నియామకలో కారుణ్య నియామకాలు జరపాలని అంగన్వాడీ టీచర్స్ కు మిషన్ భగీరథ సర్వే పనులు అప్పగించవద్దని పై సమస్యలతో పాటు పెండింగ్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు సిడిపిఓ ను కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సమ్మయ్య హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్స్ &హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షు రాలుఏ.రజిత,ప్రధాన కార్యదర్శిడి.రజిత, జిల్లా నాయకురాళ్లువై.పద్మ,కవిత,ఎస్.అంబికా దేవి,భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన కరీంనగర్ పట్టణ బిజెపినేతలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బిజెపి కరీంనగర్ పట్టణ నేతలు మంగళవారం డిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన వారిలో మాసం గణేష్ , శశి, తోట అనిల్ , శ్రీరాములశ్రీకాంత్, కలికోట మోహన్ ,అజయ్ ,దినేష్ ,రాజేందర్ సుమన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం తమలాంటి బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తినిస్తుందన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించడం సంతోషంగా ఉందని వారు ఈ సందర్భంగా అన్నారు.

## కరీంనగర్ బస్ స్టేషన్లో మహిళ ప్రసవం

**- పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించిన మంత్రి పొన్నం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డా.బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్ కరీంనగర్ ఆవరణలో ఆదివారం రోజున సాయంత్రం ఒడిషా రాష్ట్రానికి చెందిన నిండు గర్భిణి అయిన కుమారి తన భర్త జూలతో కలిసి కుంట ( భద్రాచలం ) వెళ్ళుటకు కరీంనగర్ బస్ స్టేషన్ చేరుకున్నారు. ఆ సమయములో కుమారికి పురిటి నొప్పులు వచ్చాయి. కాసేపటికి ఎక్కువ కావటంతో ఆమె భర్త అక్కడే వున్న ఆర్టీసీ సిబ్బంది సహాయం కోరారు. వారు వెంటనే 108 సిబ్బందికి ఫోన్ చేశారు. ఇంతలో అక్కడే వున్న ఆర్టీసీ మహిళా సిబ్బంది ప్లాట్ఫాం ఎదురుగా వున్న చెట్టు క్రిందకు కుమారిని తీసుకువెళ్ళి చుట్టూ చీరలు అడ్డుగా పెట్టి డెలివరీ చేశారు. అదే సమయములో 108 సిబ్బంది అక్కడికి చేరుకొని సహాయంఅందించారు. కుమారికి పండంటి ఆడబిడ్డ జన్మించగా 108 వాహనములో తల్లీ బిడ్డను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లీ బిడ్డ క్షేమంగా వున్నారు. పురుడు పోసిన ఆర్టీసీ ఔట్సోర్సింగ్ సిబ్బంది సైదమ్మ, రేణుక, భవాణి, లావణ్య, స్టేషన్ మేనేజర్ నోముల అంజయ్యలను ప్రతి ఒక్కరూ అభినందించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న సిబ్బందిని రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేళా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్లలు శాలువా,రూ.లు 5000/- నగదుతో సత్కరించి అభినందించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. వినోద్ కుమార్, రీజనల్ మేనేజర్ ఎన్, సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతి రెడ్డి, కె. సత్యనారాయణ, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, కరీంనగర్ బస్ స్టేషన్ రజినీ కృష్ణ పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణ ఫోటో,వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ LIC భవన్ లో కరీంనగర్ పట్టణ ఫోటో,వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. అందులో భాగంగా ఫోటో గ్రాఫర్ ల సమస్యల గురించి చర్చించడం జరిగింది. అంతే కాకుండా నూతన అధ్యక్షుడిని , ఉపాధ్యక్షులు, ట్రెజరీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. తదనుగుణంగా అధ్యక్షుడు పురుమ శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నివాస్ , జనరల్ సెక్రటరీ తోట శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ కర్నే శ్రీ హరి, కోశాధికారి అల్లం నగేష్ ,ఇ.సి మెంబెర్స్ వి.ప్రశాంత్ , ఎమ్ శ్రీకాంత్, బి శేఖర్ చంద్ర, టి. గణేష్, వి.పవన్ కుమార్, కె.సాయి కుమార్. నియమితులయ్యారు.

## డంపు యార్డు శాశ్వత పరిష్కారం కొరకు మంత్రికి విన్నపం

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలోని డంపు యార్డు గురించి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య వినతి పత్రం ఇచ్చినారు. కరీంనగర్ పట్టణము నందు గల పాత 26వ డివిజన్ నూతన (ప్రస్తుత 9వ డివిజన్) లోని కోతి రాంపూర్ లోని బైపాస్ ఎల్లమ్మ గుడి ప్రక్కన పాత గ్రామపంచాయతీ రాంపూర్ పంచాయతీ కొరకై డంపు యర్డును ఏర్పాటు చేయడమైనది. కానీ గ్రామపంచాయతీ మున్సిపాలిటీలో విలీనమైన సమయంలో 30 వార్డులు ప్రస్తుతం నగరపాలక సంస్థలో దాదాపు 50 వార్డులకు సంబంధించిన చెత్తను తరలించుచున్నారు. దీనివలన మంటలు అంటుకొని దాదాపు 6 డివిజన్లకు మరియు రెండు గ్రామపంచాయతీలకు ఆరోగ్య సమస్యలు వచ్చుచున్నవి. బైపాస్ రోడ్డులో ఇట్టి పొగ వలన దారి కనబడక ప్రమాదాలు జరుగుచున్నవి. కావున ఇట్టి డంపు యార్డును పట్టణమునకు దూరంగా శాశ్వతంగా తరలించి పై డివిజన్లకు మరియు గ్రామ పంచాయతీ ప్రజలకు ఆరోగ్య సమస్యల నుండి విముక్తి కలిగించి కాపాడగలరని మనవి.వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ కార్పొరేటర్లు మాచర్ల ప్రసాద్, జక్కని ఉమాపతి, కోడూరి రవీందర్ గౌడ్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ ములకల ప్రవీణ్ మరియు వంగ నాగరాజ్, భాకం ఆంజనేయులు, సిర్ర కిరణ్ , కొత్వాల్ మహేందర్, అల్లం కనక లక్ష్మి ,నేదునూరి మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## భక్తి పారవశ్యంతో బిజిగిరి షరీఫ్ దర్గా సందల్ ఉత్సవం

**- భక్తులతో కిటకిటలాడిన బిజిగిరి షరీఫ్ దర్గా**

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకేషావ్ అలీ రహమతుల్లా అలై దర్గా సందల్ (గ్రంథ లేపనం) ఉత్సవం సోమవారం రాత్రి 11 గంటలకు మొళ్ళపల్లి గ్రామం పెద్ద బిజిగిరి షరీఫ్ గ్రామం నుండి భక్తిశ్రద్ధలతో, మేళతాళాలతో, అల్లాహ్ కీర్తనలతో ప్రారంభమై మంగళవారం తెల్లవారుజామున దర్గాకు చేరుకోగా దర్గాలోని సమాధులకు సందల్ అలరింపజేసి చాదర్లు సమర్పించారు. మత గురువు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులు క్యూ లైన్ లో నిలబడి దర్గా దర్శనం చేసుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, షాహుస్సేన్ సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్, ఆజమ్, జలీల్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల ఫిట్ నెస్‌ను తనిఖీ చేయాలని వినతి

**సూర్య, హుజురాబాద్**



విద్యా సంవత్సరం ప్రారంభమైనందున హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల ఫిట్ నెస్‌ను తనిఖీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచె వేణుకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు రవాణా శాఖ నిబంధనలు పాటించడం లేదని, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తూ బస్సు కిటికీలకి గ్రిల్స్ పెట్టకుండా, బస్సుల్లో ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కీట్ లేకుండా, క్లీనర్లను ఉంచకుండా విద్యార్థులను తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేట్ బస్సుల ఫిట్ నెస్ ను తనిఖీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము, మండల సహాయ కార్యదర్శి రాపెల్లి రోహిత్, లంకదాసరి రాహుల్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి చెందాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తనుగుల గ్రామానికి చెందిన మూల ప్రభాకర్ కు చెందిన ఒక గేదె, పైడిపల్లి సంపత్ కు చెందిన ఒక గేదె మేత కోసం పొలం వైపునకు వెళ్లాయి. గేదెలు మేత మేస్తున్న సమయంలో తెగి పడిన విద్యుత్ తీగలు తగలడంతో షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. గేదెల యజమానులు మంగళవారం వాటికోసం వెతుకుతుండగా గ్రామ శివారులో తెగిపడిన విద్యుత్ తీగల కింద మృతి చెందిన గేదెలను గుర్తించారు. ఈ గేదెల విలువ సుమారు రూ. 1.20 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. పాడి గేదెలు మృతి చెందటంతో తమ కుటుంబ జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు.

## సత్యం గౌడ్ కవితలను ఆవిష్కరించిన ఎంపీ ఈటల రాజేందర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ ప్రజా కవి, మానవ విలువల పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు నాగుల సత్యం గౌడ్ రచించిన కవితలను మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ మంగళవారం ఆవిష్కరించారు. షామీర్ పేట లోని ఈటల నివాసంలో సత్యం గౌడ్ ఎంపీగా విజయం సాధించిన ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సత్యం గౌడ్ రచించిన కవిత సంకలనాన్ని ఈటల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం గౌడ్ తన రచనలతో సమాజాన్ని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అది ప్రశంసనీయమని అన్నారు. అనంతరం సత్యం గౌడ్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ ప్రజల మనిషిని ఆయన చేసిన సేవలే ఆయనను గెలిపించాయని అన్నారు.



సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల

బుధవారం 19 జూన్ 2024



# వృద్ధులకు వరం రివర్స్ మార్టిగేజ్

**సూర్య జగిత్యాల**

సీనియర్ సిటిజెన్లకు పోషణ, ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణకు అవగాహన వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ సమావేశ మందిరంలో రివర్స్ మార్టిగేజ్ అనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విషయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007నియమావళి 2011 మేరకు తల్లిదండ్రు లను పట్టించుకోకుండా, వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి అయిన ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తిని,బ్యాంకు లో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు.ఆ వయోధికులయిన తల్లి దండ్రులు బతికున్నంతవరకు తగు పోషణ ఖర్చులు ఆ బ్యాంకు ద్వారా పొందే వీలుందని,ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజెన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందన్నారు. ఆ వారసులు అప్పు చెల్లించడానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు,వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అంద జేస్తారని తెలిపారు.ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయం గా పరిగణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం సంబంధించిన సీనియర్ సిటిజెన్స్ కు లేదని హరి అశోక్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం



విజయ్,పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ,, మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, సంయుక్త కార్యదర్శి జి.రాజ్ గోపాల్ చారి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ ,నల్లా లక్ష్మీ నారాయణ,సైఫోద్దిన్ మెట్పల్లి అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు కె.గంగాధర్,, మల్యాల్ అధ్యక్షుడు ముకుంద దేవా రెడ్డి, ధర్మపురి అధ్యక్షుడు నర్సయ్య,వివిధ మండలాల ప్రతినిధులు సింగం గంగాదర్, నారాయణ, దేవేందర్ రావు, ఎం.డి. ఎక్బాల్, సయ్యద్ హుస్సేన్ ,కొండాపూర్ యాకూబ్, ప్రసాద్,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కుంటలు ఆక్రమణకు గురికాకుండా చూడాలి

**- గంగపుత్ర సంఘాల అధ్యక్షుడు కంతి హరికుమార్**

**సూర్య మెట్‌పల్లి:-**



అధికారుల అలసత్వం అక్రమార్కులకు వర ంగా మారి చెరువులు కుంటలు ఆక్ర మ ణకు గురవుతున్నాయని మెట్‌పల్లి మం డల గంగపుత్ర సంఘాల అధ్యక్షుడు కంతి హరికుమార్ ఆరోపించారు. మండలంలోని వెల్లుల్ల పెద్ద చెరువు కుంటల అన్య క్రాంతంపై మంగళవారం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో వెల్లుల్ల పెద్ద చెరువు కుంటలను యదేచ్ఛగా ఆక్రమించిన అక్రమార్కుల ఆక్రమణలు నేటికి నిరాటంకంగా కొనసాగు తున్నాయని, సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వదిలేయడంతో నేడు అవి కనుమరుగయ్యే దుస్థితి నెలకొందని అన్నారు. చెరువులు కుంటల పై ప్రభుత్వానికి లీజు రకము చెల్లిస్తూ జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులకు చెరువులు, కుంటల శిఖం భూముల ఆక్రమణలు తమ జీవనోపాధికి తీవ్రంగా గండి కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెల్లుల్ల పెద్ద చెరువు,కుంటలపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న సుమారు 3 వందల మంది మత్స్యకార కుటుంబాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, దీనికంతటికి సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడమే ప్రధాన కారణమని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అధికారులు కనులు తెరిచి చర్యలకు ఉపక్రమించకపోతే, చెరువు కుంటల శిఖం భూములు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు లక్కంపల్లి రమేష్, తేల రాజయ్య, చిన్న రాజయ్య, నరసయ్య, నరేందర్, రమేష్ బొబ్బిలి, పెద్ద ముంజయ్య, రాజేశ్వర్, రాజేందర్, రాజేష్, శంకర్, భానుచందర్, శేఖర్, శ్రీనివాస్, సాగర్, స్థానిక సంఘం అధ్యక్షులు ధ్యావని పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న ప్రముఖులు

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట ప్రముఖ పుణ్యక్షేత్రంకొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి మంగళ వారంకరీంనగర్ ఇంటె లిజెన్స్ ఎస్పీ రాజ మహేందర్ నాయక్ దర్శించుకున్నారు అలాగే అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిలిక శ్రీనివాస్ ఆలయ అర్చకులుతదితరులు పాల్గొన్నారు

## రాజారెడ్డిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన కటకం రాజారెడ్డి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఉండగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు మంగళవారం మాదాపూర్ గ్రామంలోని రాజారెడ్డి గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు .మెరుగైన వైద్యం చేయించుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బోయినపల్లి సత్యనారాయణ రావు ,స్థానిక ఎంపీటీసీ సభ్యులు చేపూరి కృష్ణారెడ్డి ,కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి , పడాల లచ్చన్న ,దాసరి రాజశేఖర్, మల్లారెడ్డి ,అభి ,నరసయ్య, రాజారెడ్డి ఉన్నారు.

## గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి.

**సూర్య,రాయికల్**

మండలంలోని కట్కాపూర్ గ్రామానికి చెందిన మహిళలు తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలంటూ మంగళవారం ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాయికల్ నుంచి కట్కాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. అత్యవసర సమయాల్లో జగిత్యాల కోరుట్ల వంటి పట్టణాలకు ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఇతర గ్రామాలకు ప్రయాణం చేయాలంటే ఆటోలు తప్ప ఇతర సౌకర్యాలు ఏమీ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి కట్కాపూర్- రాయికల్ బస్సు సౌకర్యం కల్పించాలని,లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు సుజాత,భాగ్యలక్ష్మి, శారిక, లావణ్య,జల,లక్ష్మి,భాగ్య, పర్వీనా బేగం,రజిత తదితరులు పాల్గొన్నారు.





## స్వర్ణకారులపై పోలీసుల వేధింపులు మానుకోవాలి

**- స్వర్ణకార సంఘం నాయకుల డిమాండ్**

**- దుకాణాల బంద్, ఆర్డీవోకు వినతి**

**సూర్య మెట్‌పల్లి:-**

స్వర్ణకారులపై పోలీసులు దొంగ బంగారం రికవరీ కేసులు పెట్టి వేధించడం మానుకోవాలని స్వర్ణకార సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్వర్ణకారులపై దొంగ బంగారం రికవరీ కేసులు పెడుతూ వేధించడం మానివేయాలని స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా మంగళవారం పట్టణంలో సహకార సంఘం, వెండి వర్తక సంఘం, సిల్వర్ జువెలరీస్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్ణకారులు దుకాణాలు బంద్ చేసి ఆర్డీవో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయల్లో వినతిపత్రం అందజేశారు. పోలీసులు దొంగ బంగారం రికవరీ పేరుతో స్వర్ణకారులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని. ఎవరైనా ఫిర్యాదు చేస్తే పూర్తిగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని. అనవసరంగా కేసులు బనాయించి వేధింపులకు గురి చేయకుండా ప్రభుత్వం పోలీసులకు ఆదేశాలు జారీ చేసే విధంగా కృషి చేయాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు. స్వర్ణకార సంఘం అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి, వెండి బంగారం వర్తక సంఘం అధ్యక్షులు నాంపల్లి మారుతి, సిల్వర్ జువెలరీ మార్చంట్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీధర్, దురిశెట్టి నటరాజ్, నాంపల్లి సంజీవ్, మహేందర్, ఇందూరి గిరిధర్, తునికి ఆనంద్, తునికి భూమయ్య, అంజయ్య, శ్రీపాద సతీష్, లక్ష్మణ్, ఇల్లెందుల రమేష్, ప్రకాష్, భూమేశ్వర్, బి శ్రీనివాస్, స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు

## గ్రామ దేవతకు ఘనంగా గిరిపుత్రుల పూజలు

**సూర్య, రాయికల్**



మండలం లోని లోక్యానాయక్ తండా గ్రామ గిరి పుత్రులు సమాన్కర్ (పస్కా )పండుగను ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు,పశువులు బాగుండాలి అని,తండా ప్రజలు ఆయురారోగ్యములతో సుఖశాంతులతో ఉండాలని కోరుతూ,తమ ఆరాధ్య దేవత మ్యారమా యాడిని పూజిస్తూ,తమ కోరికలు తీర్చాలి అని వేడుకున్నారు.ఈ సందర్భంగా గిరి పుత్రులు వారి సంస్కృతి,సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.ఈ కార్యక్రమం లో గిరిజన శక్తి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్, సంఘం నాయకులు భూక్యా రవి నాయక్, సూర్య నాయక్,భూక్యా రాజు నాయక్,భూక్యా అర్జున్ నాయక్, నునవత్ రాజు నాయక్,లావుద్యా రతిలాల్ నాయక్,నునవత్ తిరుపతి నాయక్, బాపూరావు,రవి నాయక్,వినోద్ నాయక్, మాలవత్ తిరుపతి నాయక్ తండా ప్రజలు పాల్గొన్నారు.

## వరి సాగులో విత్తన ఎంపికలలో మెలకువలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతు వేదికలు వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వానాకాలంలో వరి సాగులో వివిధ రకాల వంగడాలు కొత్తగా విడుదల చేసిన వరి వంగడాలలో గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు .డాక్టర్ ఎల్ కృష్ణ విత్తన శాస్త్రవేత్త రైతులకు మొక్కజొన్న విత్తన సాగు మెలకువలు యాజమాన్య పద్ధతులు అవగాహన కల్పించారు. వ్యవసాయలో వినూత్న పద్ధతులలో సేంద్రియ పద్ధతులతో మంచి దిగుబడులు సాధించవచ్చని రైతులకు మెలకువలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపిక నరేష్ రవళి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

– ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్

సూర్య, జమ్మికుంట రూరల్

జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గా లో మంగళవారం ఉర్సు ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ చాదర్లను తీసుకువచ్చి హజ్రత్, సయ్యద్ ఇంకుషావలి సమాదులకు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ బిజిగిరి షరీఫ్ దర్గాను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, ఈ ప్రదేశం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని, ఇక్కడికి భక్తులు



కులాలకు, మతాలకు అతీతంగా వచ్చి మొక్కులు చెల్లించుకుంటారని, కోరిన కోరికలు నెరవేరుతా యని నమ్మకం, విశ్వాసంతో ఇక్కడికి వస్తున్నారనీ తెలిపారు. వచ్చిన భక్తులకు దర్గా కమిటీ సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వుండాలని, నియోజకవర్గంలో ని ప్రజలంతా పాడి పంటలు సమృద్ధిగా ఎదగాలని దేవుని కోరుకున్నానని అన్నారు. వొడితల ప్రణవ్ వెంట దర్గా కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, కొల్లూరు కిరణ్, సుంకరి రమేష్, సజ్జు, మొలుగురి సదయ్య, సతీష్ రెడ్డి, పుల్లూరి సదానందం, సంపత్, రాహుల్, నాగభూషణం, కొమురయ్య, రాజకుమార్, రాచపల్లి రమేష్, వెంకటరెడ్డి, రాందాస్, రాములు, మల్లేష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది లీటర్ల గుడుంబా పట్టివేత

సూర్య తంగళ్లపల్లి



జిల్లెల గ్రామంలోని ఒక వృద్ధుడు గుడుంబా అమ్ముతున్నడని సమాచారం మేరకు తంగళ్ళపల్లి పోలీసులు, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా వెళ్లి దాడి చేయగా బండే.ఎల్లయ్య అనే వ్యక్తి వద్ద పది లీటర్ల గుడుంబా దొరికినట్టు అట్టి గుడుంబా అక్రమంగా అమ్ముతున్న బండే.ఎల్లయ్య పైన కేసు నమోదు చేసి గుడుంబా సీజ్ చేసినట్టు తంగళ్ళపల్లి ఎస్.ఐ డి.సుధాకర్ తెలిపారు. మండలంలో ఎవరైనా గుడుంబా, గుట్కా అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి ఎవరైనా సమాచారం ఇచ్చినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో మూడో విడత సామాజిక తనిఖీలు

సూర్య, ఇల్లందకుంట

మూడో విడత సామాజిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఎంపీపీ సరిగొమ్ముల పావని అధ్యక్షతన ప్రజావేదికలో డి ఆర్ డి ఓ శ్రీధర్ పాల్గొని వివిధ గ్రామాలలో తనిఖీ బృందం వారు తనిఖీ చేసిన వివరాలను పరిశీలించి ఉపాధి హామీ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఆదేశాలను జారీ చేశారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చిన క్రమంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు దగ్ధమవుతున్నాయని అటువంటి చర్యలను ఆపాలని, అలాగే చెరువులలో అనధికారికంగా వ్యక్తులు జెసిబి లతో మట్టిని తరలించుకుపోతున్నారని, అలాంటి వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని, అలాగే ఈజీఎస్ సిబ్బంది రికార్డ్ లలో ఏ విధమైన పొరపాట్లకు తావివ్వకుండా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ సంధ్యారాణి, అంబుడ్స్ మెన్ లక్ష్మీనారాయణ, విజిలెన్స్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, ఎస్ ఆర్ పి పాండురంగ, ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ కే. రవికుమార్, టీ ఏ లు, ఎఫ్ఏ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆనందాన్నిస్తాయి

– ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి

సూర్య ధర్మపురి



క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆనందాన్నిస్తాయని ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ధర్మపురిలో నిర్వహిస్తున్న డిపిఎల్ క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళవారం పోలీసులకు, పాత్రికేయులకు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. పోలీస్ జట్టు విజయం సాధించగా పాత్రికేయుల జట్టు రన్నరప్ గా నిలిచింది. గెలిచిన జట్టుకు విన్నర్ కప్ తో పాటు మ్యాచ్ లో ప్రతిభ కనబరిచిన ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్, కానిస్టేబుల్స్ రమేష్, రాము, చక్రిలకు షీల్డ్స్ అందజేయగా రన్నరప్ టీం లోని సురేష్, బాకి చందు, ముప్పట్ల రాజేందర్ లకు మెమొంటోలను అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీసులకు పాత్రికేయులకు మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ మ్యాచ్ ను నిర్వహించిన టోర్నీ ఆర్గనైజర్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సంగనబట్ల రామకృష్ణయ్య, ధర్మపురి, వెల్గటూర్ మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్య, రాయికల్



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామ శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవం గా జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో గోనే విష్ణు ఏకగ్రీవంగా మూడోసారి ఎన్నిక కాగా, వాసరి రవి,మ్యాకల గంగన్న, భోయిని నరేందర్ లు సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సమస్యలు ఎదురైన వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు గుర్రు మల్లారెడ్డి, గడ్డం మల్లారెడ్డి,వీరవేని మహేష్,దానవేని నర్సయ్య,ఎట్టం గంగారెడ్డి,నేతుల మహేష్,మర్రి తిరుపతి,గోనె రాజు, 400 మంది యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

సూర్య సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 12వ వార్షికోత్సవ సందర్భంగా రేణుక జమదగ్నిల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 12 వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శాకాహారి ఎల్లమ్మ దేవాలయంలో నేటి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం,మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. వేదమూర్తులైన బ్రాహ్మణవత్వంలో సమక్షంలో ఈ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కుంకుమ పూజలో పాల్గొన్నారు. చివరగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## పాడి కౌశిక్ రెడ్డి ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం

సూర్య, జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర రైల్వే, జలశక్తి సహాయ మంత్రి సోమన్న హాజరైన కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రసంగిస్తుండగా ఆయన ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం బిజెపి, కాంగ్రెస్ నేతలు చేశారు. కౌశిక్ రెడ్డి సీఎం కేసీఆర్ ప్రారంభించిన రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, కాళేశ్వరం ప్రాజెక్టు తదితర అంశాలు వివరిస్తుండగా బిజెపి, కాంగ్రెస్ నేతలు ఒకసారిగా అడ్డు తగలడం విస్మయానికి గురిచేసింది. నియోజకవర్గ ఎమ్మెల్యేగా అధికారిక కార్యక్రమానికి హాజరై ప్రసంగిస్తుండగా ఇరు పార్టీల నేతలు కుమ్మక్కై అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. ఈ విషయమై బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎమ్మెల్యేగా అధికారిక పార్టీ కార్యక్రమంలో మాట్లాడే హక్కు లేదా అని ప్రశ్నించారు. కేసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలని కౌశిక్ రెడ్డి వివరించారని, దీన్ని అడ్డుకోవడం ప్రోటోకాల్ ను విస్మరించడమేనని మండిపడ్డారు. అలాంటప్పుడు కార్యక్రమాలు ఎందుకు నిర్వహిస్తున్నారని, ఎందుకు ఎమ్మెల్యేను ఆహ్వానించారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ, అపహస్యం చేస్తున్నారని, ఇది శాసనసభ్యుల హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని అన్నారు. దమ్ముంటే కాంగ్రెస్, బిజెపి నాయకులు వారు చేసిన కార్యక్రమాల గురించి చెప్పుకోవాలని, అంతేకానీ ఎమ్మెల్యే ప్రసంగాన్ని ఆపాలని ప్రయత్నించడం వారి కుటిల రాజకీయ నీతికి దర్పణం అని అన్నారు.

## హోటల్స్, టిఫిన్ సెంటర్లపై అధికారుల తనిఖీలు

– అపరిశుభ్రంపై ఆగ్రహం

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గల హోటల్స్ టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. నాణ్యత శుభ్రత విషయం పరిశీలించి పలు హోటల్, టిఫిన్ సెంటర్ల యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంపై ప్రభావం చూపే వీటిపై అజాగ్రత్తగా ఉండడంపై పలువురిని వారు మందలించారు. మంగళవారం మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మాదారపు కిషన్ రావు, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ వినయ్ తో పాటు సిబ్బంది హుజురాబాద్ పట్టణంలోని సుమారు 25 టిఫిన్ సెంటర్స్, బేకరీ, హోటల్, వైన్ షాపుల్లో తయారు చేస్తున్న పదార్థాలు, తిను బండరాలు, వాటి తయారీకి ఉపయోగించే ముడి సరుకుల్లో, వాడే నూనెలో నాణ్యత ను పరిశీలించారు. వంటశాల పరిసరాల పరిశుభ్రత విషయంలో అద్వానంగా ఉన్న పరిస్థితులను చూసి యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, దీనివల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ప్రభావం చూపుతుందని, వ్యాపారం లాభాపేక్ష కోసమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని, మరోసారి ఇలాంటి తప్పు జరిగితే భారీ జరిమానాలు విధించడం జరుగుతుం దని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవానులు పాలకుర్తి అనిల్, రొంటాల సుధీర్, పాకాల రవీందర్ రెడ్డి, వలి పాషా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ 2025 (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్ష పరీక్ష కొరకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యల,పెద్దపల్లి లోని డిగ్రీ పాసైన బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,ఈబీసీ అభ్యర్థులుసివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 19-6-2024 తేదీ నుండి 3-7-2024తేదీ వరకు వెబ్సైటwww.tgbcstudycircle.cgg.gov.inఅప్లాయి చేసుకోవలని సూచించారు. ఈ కోచింగ్ తరగతులు 18- 07-2024 నుండి 18-4-2025 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణలో మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా,అందులో 100 మందికి గాను 07.07.2024న నిర్వహించే ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారని,మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు %ఖూాజ% ద్వారా నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని నేరుగా తీసుకొనబడుతారని,వారు సంబంధిత పత్రాలతో తేది 03-07-2024లోగా టి.జీ.బీ.సీ. స్టడీ సర్కిల్ లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059 దరఖాస్తును సమర్పించాలని సూచించారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్, భోజన, రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5000/-, రూ.5000/- లను బుక్ ఫండ్ నిమిత్తము ఒక్కసారి ఇవ్వబడును. గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించి నట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాదులో ఉండునని సూచించారు. కావున అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎన్నికలలో కౌశిక హరి ఘన విజయం

– ఉత్కంఠ పోరులో విజయం సాధించిన బిఆర్ఎస్...

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



బసంత్ నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మిక సంఘం ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి బలపరిచిన మాదాస్ శ్రీనివాస్ 66 ఓట్లతో ఘన విజయం పొందారు. 809 మంది కాంట్రాక్ట్ కార్మికులకు 788 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 5.30 నుండి మధ్యాహ్నం 3.30 వరకు పోలింగ్ నిర్వహించారు. అనంతరం నాలుగు గంటలకు కౌంటింగ్ ప్రారంభించగా బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక హరి బలపరిచిన అభ్యర్థి మాదాసు శ్రీనివాస్ మోటార్ సైకిల్ గుర్తుకు 418 ఓట్లు రాగా, కాంగ్రెస్ నాయకుడు బయ్య పు మనోహర్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి నగునూరి రమేష్ కు 352 ఓట్లు వచ్చాయి. దేవీ లక్ష్మీ నరసయ్య ప్యానల్ కు ఒక ఓటు రాగా స్వతంత్ర అభ్యర్థి కాల్వ నరేష్ కు 9 ఓట్లు వచ్చాయి. 7 చెల్లని ఓట్లు వచ్చాయి. కౌశక హరి ప్యానల్ విజయంతో ఫ్యాక్టరీ ఆవరణలో కార్మికుల సంబరాలు అంబరాన్నంటాయి. ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ ఆధ్వర్యంలో సిఐలు కృష్ణ, సుబ్బారెడ్డి, ఎస్ఐలు స్వామి, శివాని, మల్లేష్, ఓంకార్ లు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 19 జూన్ 2024



# నీట్‌పై తక్షణమే సమగ్ర విచారణ జరపాలి

**– టిఆర్ఎస్ విద్యార్థి విభాగం కంచర్ల రవి గౌడ్ డిమాండ్**

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో రవి గౌడ్ మాట్లాడుతూ,నీట్ నిర్వహణలో జరిగిన అవకతవకల పై సమగ్ర విచారణ చేపట్టి బాద్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కష్టపడి చదివి పరీక్ష రాసిన లక్షలాది మంది విద్యార్థులకు వారి తల్లితండ్రులకు భరోసా ఇవ్వాలి అని, దేశ వ్యాప్తంగా ఈ పరీక్షలో జరిగిన అవకతవకలను నిగ్గు తేల్చాలని,నీట్ అక్రమాల పైన ప్రధాని మోదీ నోరు తెరువలని డిమాండ్ చేశారు. గుజరాత్ లో నీట్ పరీక్ష పత్రాలు అమ్ముకున్న వైనం పైన ప్రధాని ఎందుకు మాట్లాడటం లేదు.నీట్ అక్రమాలతో తెలంగాణ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది అని ఆవేదన వ్యక్తం చేశారు.మొదటి నుంచే నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్యవహారం లో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తుంది అని,గతం లో ఎప్పుడు లేని విధంగా నీట్ ఎగ్జామ్ లో 67 మంది కి ఫస్ట్ ర్యాంక్ రావడం ఎన్నో రకాల అనుమానాలకు దారి తీస్తుంది అని,అందులో కూడా ఒకే సెంటర్ నుండి ఎనిమిది మంది విద్యార్థులు 720 మార్కులు సాధించడం చూస్తే పెపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయి లో జరిగింది అర్థం అవుతుంది అన్నారు ఒక మార్కు తేడా తోనే విద్యార్థుల ర్యాంకులు మారిపోతాయి అని ఎంతో మంది అవకాశాలు కోల్పోతారని విద్యార్థులు భారీగా నష్టపోయారని.ఎడ్యుకేషన్ హబ్ గా వున్న తెలంగాణ లో కూడా 150 వరకు ఒక్క ర్యాంక్ రాకపోవడం నీట్ అక్రమాలకు అద్దం పడుతుంది.దీని పైన ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి కానీ ఈ రాష్ట్ర ఎంపీ లు కేంద్ర మంత్రులు నోరు మెదపకపోవడం దురదృష్టం అని, అంతే కాకుండా గ్రేస్ మార్కుల విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,తెలంగాణ విద్యార్థులు కూడా తీవ్రంగా నష్టపోయారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరుపున డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు, నవీన్,ఒగ్గు అరవింద్,రుద్రవేనీ సుజిత్,కొడం వెంకటేష్,గౌరు రాకేష్,సుర రంజిత్, భాను నరేష్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ త్వరగా చేపట్టాలి

**-రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జలాశయాల్లో వదిలే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం త్వరగా చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య శాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7వేలకు పైగా మత్స్యకార సొసైటీలకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత సంవత్సరం ఏప్రిల్, మే నెలలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ఆగస్టు నెలలో చేప పిల్లలను జలాశయాల్లో వదిలే కార్యక్రమం పూర్తయిందని ఆయన వెల్లడించారు.ఈ సంవత్సరం టెండర్ ప్రక్రియనే ఇంకా పూర్తి కానందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉచిత చేప పిల్లల పంపిణీకి కార్యాచరణ రూపొందించాలని కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మూడు ప్రధాన జలాశయాలైన మిడ్ మానేర్,అనంతగిరి,అప్పర్ మానేరు జలాశయాలతో పాటు 440 చెరువులలో చేప పిల్లలు వదలాల్సి ఉందన్నారు. దీనికి గాను కోటి నలభై లక్షల చేప పిల్లలను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేయాల్సి ఉందని ఆయన వెల్లడించారు. చేప పిల్లలను జలాశయాల్లో వదలడం ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి దొరుకుతుందన్న ఆయన, ఈ సంవత్సరం కూడా త్వరగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సిఇఐఆర్ సహాయంతో మొబైల్ ఫోన్ లభ్యమైంది

**– అప్పగించిన ఎస్సై**

**సూర్య,ఇల్లంతకుంట**

సి.ఇ.ఐ.ఆర్ అప్లికేషన్ సహా యంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను పట్టుకొని బాధితుడికి అప్పగించినట్లు ఎస్ఐ ఎల్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గత సంవత్సరంలో మండలం లోని పెద్ద లింగాపూర్ కీర్తి శ్రీకాంత్ కు చెందిన రూ. 20వేల విలువ గల వివో Y565G మొబైల్ ఫోన్ పోయిందని ఏప్రిల్ నెల 10 న పోలీస్ స్టేషన్ కు రాగా వారి మొబైల్ ఫోన్ ల వివరాలను సి.ఇ.ఐ.ఆర్ అప్లికేషన్ లో నమోదు చేయగా అట్టి ఫోన్ లో వేరే వ్యక్తి సిమ్ కార్డు వేయడంతో పోలీస్ స్టేషన్ కు అలెర్ట్ మెసేజ్ రావడం తో అట్టి మొబైల్ ఫోన్ ను గుర్తించి మంగళవారం బాధితుడ కి అప్పగించగా బాధితుడు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు.కృషి చేసిన పోలీస్ కానిస్టేబుళ్లు కె.లక్ష్మీనారాయణ లను ఎస్సై అభినందించారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మల్లికార్జున్

**సూర్య ముస్తాబాద్**



ప్రస్తుతం అవునూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తిస్తున్న బూసా మల్లికార్జున్ మంగళవారము ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ ఇంఛార్జి కార్యదర్శి గా పదవి బాధ్యతలు చేపట్టారు.

## స్వర్ణకారులను ఆదుకోవాలని తహాసీల్దార్‌కు వినతి

**– మండల స్వర్ణకారుల సంఘము**

**సూర్య ముస్తాబాద్**



స్వర్ణకారుల సంఘము మండల అధ్యక్షులు చింతోజు బాలయ్య స్వర్ణ కారుల సంఘ సభ్యులతో కలసి తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ చేతి వృత్తులు చేసుకునే స్వర్ణ కారుల పరిస్థితి దిన దినము అగమ్య గోచరంగా మారింది.స్వర్ణ కారులు ఎవరైనా అకాల మరణం, అత్మ హత్య చేసుకొని చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని,పెన్షన్, బీమా సౌకర్యాలు కల్పించాలని,జీఓ ఎంఎస్ 272 ను అమలు చేయాలని కోరారు.గీత,నేత,కార్మికులకు ఇస్తున్న విధంగా వృద్ధ స్వర్ణ కారులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. స్వర్ణ కారుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డ్‌ను ఏర్పాటు చేసి స్వర్ణ కారుల కుటుంబాలను ఆదుకోవాలని, పుస్తెలు,మెట్టెలు,లక్ష్మి రూపాలను, నిశ్చితార్థం ఉంగరాలను స్వర్ణ కారులే చేసెలే జీఓ జారి చేయాలని కోరారు. స్వర్ణ కారుల సంఘం మండల అధ్యక్షులు చింతోజూ బాలయ్య,తుమ్మనపల్లి సతీష్,చింతోజ్ శ్రీనివాస్,నారోజు రాజు,వెంగలము శ్రీనివాస్, అనిల్,చింతొజు సంతోష్, సత్యనారాయణ,బ్రహ్మాచారి, నవీన్,పాల్గొన్నారు.

## జీలుగా పంటను భూమిలో 45 రోజులను కలియ దున్నాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండల కేంద్రంలో క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి వాణి జీలుగా పంటను పరిశీలించారు. జీలుక పంటను 45 రోజులలో భూమిలో కలియ దున్నాలని రైతులకు సూచించారు భూమిలో సేంద్రియ పదార్థం పెరిగి అధిక దిగుబడ పెరుగుతుందని అలాగే భూమి సారవంతంగా మారుతూనే కత్తెర పురుగు ఆశించినట్లయితే పాలు ఒక శాతం సున్నం తొమ్మిది శాతం ఇసుకలు కలిపి ఒక్క సుడులలో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తీపిగా నరేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్

**సూర్య కథలాపూర్**

తమ సమస్యలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి,పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తాండ్రియాల మాజీ సర్పంచు , కాంగ్రెస్ నాయకుడు గడిల గంగా ప్రసాద్ చెప్పారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూగతంలో యాదగిరిగుట్టకు కోరుట్ల, కథలాపూర్ , వేములవాడ నుండి బస్ వెళ్లేదని, దాన్ని పున:రుద్ధరించాలని,గంభీర్ పూర్,తాండ్రియాల గ్రామాల నుండి మండల కేంద్రం కథలాపూర్, కోరుట్ల పట్టణంకు కాలేజీ, పాఠశాల లకు వెళ్లే విద్యార్థులు బస్ లలో రద్దీ పెరగడం తో ఇబ్బందులకు గురౌతున్నారని బస్ ట్రిప్పులను పెంచాలని ప్రభుత్వ విప్ విన్నవించమని తెలిపారు. వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. తమ సమస్యలను ఫోన్ లో పరిష్కరించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ ఆదిని కలిసిన నూతన జిల్లా కలెక్టర్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నియోజక వర్గం శాసనసభ్యులు, ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్‌ను నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్య తలు స్వీకరిం చిన సందీప్ కుమార్ ఝా మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశా రు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి విప్ ఆది శ్రీనివాస్ ఒక విషయంపై రాగా ఆయనను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి పూల మొక్క అందజేశారు.

## గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సపాయి కార్మికుల సమ్మెబాట

**– పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల జీతాలు చెల్లిస్తేనే విధుల్లోకి**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులు సమ్మె బాట పట్టారు. పెండింగు లో ఉన్న ఆరు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి( ఈ ఓ) అశోక్ కి వినతి పత్రం అందజేశారు. చాలా రోజుల నుండి జీతాలు పెండింగ్ లో ఉండడం తో సమ్మెకు పిలుపునిస్తే డిపిఓ ఆదేశాల మేరకు వారం రోజుల టైం కేటాయించినందున విధుల్లో చేరడం జరిగిందని, విధులలో చేరినప్పటికీ పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఎప్పుడైతే మా జీతాలు తిరిగి చెల్లిస్తారో అప్పుడే విధుల్లోకి చేరుతామని వినతి పత్రంలో సఫాయి కార్మికులు పేర్కొన్నారు.

## నాగంపేట గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం డిఎల్ పీఓ విచారణ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నాగం పేట గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఎంపీటీసీ మెరు గు నాగభూషణం గ్రామ పెద్దలు సర్పంచ్ దోమకొండ లక్ష్మి కార్యద ర్శి స్రవంతి పై కలెక్టర్ కు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో భాగంగా మంగళవారం రోజున గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం పై డిఎల్ పీ ఓ నరేష్ విచారణ చేపట్టారు. పాత వాటర్ ట్యాంకర్ కు రంగులు వేసి కొత్త ట్యాంకర్ కొనుగోలు చేసినట్టు బిల్లులు పెట్టి డబ్బులు డ్రా చేశారని, గ్రామంలో మొక్కలు నాటకున్న కొత్త మొక్కలు నాటినట్టు రికార్డు చేసి డబ్బులు వాడుకున్నారని, కంపోస్ట్ ఎరువుల డంపింగ్ యార్డ్ పేరిట రూ.96 వేలు డ్రా చేసి వాడుకున్నారని, ఇవేమీ కాకుండా వివిధ పనులు చేశామని చెప్పి లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్ము వాడుకుని నిధులు దుర్వినియోగం చేశారని డి ఎల్ పి ఓ కు విచారణలో తెలిపారు. దుర్వినియోగం చేసిన డబ్బులను రికవరీ చేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు.

# అడుగంటిపోయిన
# “ఎగువ మానేరు” జలాశయ నీటిమట్టం..!

**- రెండేళ్లుగా కాళేశ్వరం గోదావరి జలాలు.. ఈసారి గోదావరి జలాలు వచ్చేనా...?**

**-జలాశయానికి కూడావెల్లి, పాల్వంచ వాగులే జీవనాధారం...**

**- వర్షాల కోసం ఎదురుచూస్తున్న ఆయకట్టు రైతులు....!**



**సూర్య గంభీరావుపేట**

తొలకరి జల్లులు పడుతున్నాయి. నార్లు పోసుకునే సమయం ఆసన్నమైంది. బోరు బావుల దగ్గర రైతన్నలు పొలం పనులలో నిమగ్నమయ్యారు.దుక్కులు దున్నీ సిద్ధం చేసుకుంటున్నారు.కానీ గంభీరావుపేట ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ మండలాలకు వ్యవసాయదారమైన నర్మాల ఎగువమానేరు జలాశయ ఆయకట్టు రైతులు ఈ సారి వర్షాలకు ఎదురుచూస్తున్నారు.ఎగువ మానేరు జలాశయంలో నీరు లేక డెడ్ స్టోరేజ్ కి చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నర్మాల ఎగువ మానేరు జలశయ ఆయకట్టు కింద రైతులు మాత్రం వర్షాలకు ఎదురు చూడాల్సి వస్తుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 31 అడుగులు కాగా ప్రస్తుతం దాదాపు10 అడుగుల నీరు మాత్రమే ఉంది. ప్రాజెక్టుకు జీవనాధారమైన మెదక్ జిల్లా కూడవెల్లి వాగు, కామారెడ్డి జిల్లా పాల్వంచ వాగులు భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తేనే ఎగువ మానేరు జలాశయంలోకి వరద నీరు వచ్చి నిండుతుంది. మండల పరిధిలో దాదాపు 20వేల ఎకరాల వరి సాగు చేస్తే ఎగువ మానేరు ద్వారా ఆయకట్టు కింద దాదాపు 13 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

### - ఈసారి కాళేశ్వరం గోదావరి జలాలు వచ్చేనా...?

గత రెండు సంవత్సరాలుగా కాళేశ్వరం జలాలు మల్లన్న సాగర్ నుండి కూడా వెల్లి వాగు ద్వారా ఎగువ మానేరు జలాశయంలోకి రావడంతో మండుటెండలో నిండుకుండలా మారి పరవళ్ళు తొక్కింది. రైతులు వర్షాల కోసం ఎదురుచూసే పరిస్థితి లేకుండా పోయింది. ఈసారి కాళేశ్వరం జలాలు వస్తాయో రావోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే గాని జలాశయం నిండే అవకాశం లేదు. వర్షాలు కురిసేది ఎప్పుడు...పంటలు పండేది ఎప్పుడు అని ఆయకట్టు రైతులు నిరాశగా ఎదురుచూస్తున్నారు.



## కాళేశ్వరం జలాలతో ఎగువ మానేరు నింపండి..



నార్లు పోసుకునే సమయం దగ్గరపడింది. ఎగువ మానేరు జలాశయంలో నీరు అడుగంటింది. ఆయకట్టు రైతులం వర్షానికి ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. గత రెండు సంవత్సరాలు నీటికి ఎలాంటి ఢోకాలేకుండే. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎర్రటి ఎండలో మానేరు జలాశయం పరవళ్ళు తొక్కడంతో చాలా సంతోషపడ్డాం. సంతోషం ఎక్కువ రోజులు లేకుండా పోయింది. కాళేశ్వరం జలాలు రాక ఇప్పుడు మళ్లీ పాత రోజులు వచ్చాయి. వర్షానికి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి గోదావరి జలాలతో ఎగువ మానేరు నింపితే బాగుంటుంది.

**ధ్యానబోయిన శ్రీనివాస్ రైతు, నర్మాల**

## రెండు సంవత్సరాలు సంతోష పడ్డాం....



గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజి మంత్రి కెటిఆర్ ప్రత్యేక చొరకవతో కాళేశ్వరం గోదావరి జలాలతో మండుటెండలో ఎగువ మానేరు జలాశయం నింపి రైతులకు ఎంతో మేలు చేసిండు.ఇప్పుడు గోదావరి జలాలు వస్తాయో రావో అర్థం కావడం లేదు. జలాశయంలో నారుమడులు పొసుకోవడానికి కూడా నీరు లేదు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం అడుగంటి పోయింది. గోదావరి జలాలను ఎగువ మానేరు జలాశయంలోకి విడుదల చేసి రైతులను ఆదుకోవాలి.

**-పిట్ల నర్సయ్య రైతు, నర్మాల**

# మా గోడు.... వినేదేవరు...!?

**- దళిత బంధు లబ్ధిదారుల పాదయాత్ర**

**సూర్య, హుజురాబాద్**

మంజూరైన డబ్బులు బ్యాంకులో ఉన్నప్పటికీ.... తీసుకోలేని... దుస్థితి.... కొత్త ప్రభుత్వం వచ్చిన మా పరిస్థితిలో మార్పు రాలేదు... మా గోడు వినేది ఎవరు...!? అంటూ ఆవేదనతో మంగళవారం దళిత బంధు బాధితులు పాదయాత్ర చేశారు. జమ్మికుంట నుండి హుజురాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించి హుజురాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ ప్రారంభించారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారుగా 17,862 మందిని లబ్ధిదారులుగా గుర్తించి మొదటి విడతగా 5 లక్షల రూపాయలు విడుదల చేసిందని, రెండో విడత విడుదల చేసే సమయంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో రెండో విడత డబ్బులు బ్యాంకులో ఉన్నప్పటికీ వాటిని వాడుకునే ఆదేశాలు రాలేదని అన్నారు. ఎన్నికలు అయిపోయాక ఇస్తామని ఇరు పార్టీలు హామీ ఇచ్చారని, అసెంబ్లీ ఎన్నికలు అయిపోయాక కూడా ఇవ్వడం లేదని, ఎన్నో సార్లు అధికారులను కలిసిన ఎవరు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత ప్రభుత్వం చేసిన పనులను కొత్త ప్రభుత్వం పూర్తి చేయాల్సింది పోయి ఆరు నెలలు గడిచినప్పటికీ దళిత బంధు విషయంలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీల వారు దళిత బంధు బాధితులను ఆదుకుంటామని హామీ



ఇచ్చారని, కానీ అవి హామీలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూడకుండా స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోలుగూరి సురేష్, మంద రాజేష్, కోలుగూరి నరేష్, రామంచ రాకేష్, అకినపల్లి ఆకాష్, మంద వేణు, ఇనుగాల బిక్షపతి, కోడెపాక రక్షిత్, దసరాపు నాగరాజు, రామంచ శ్రీకాంత్, గాజుల కుమార్, సరిత, జీడీ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను జిల్లా కలెక్టర్‌గా బాధ్య తలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝా మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ఉదయం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సముదాయానికి రాగా కలెక్టర్ సందీప్ కుమార్ జా ఆయనకు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు

**-జిల్లా కలెక్టర్‌ను కలిసిన అధికారులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝాను మంగళవారం పలువురు అధికారులు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారుల సంఘం డోర్స్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసి యేషన్ అధ్యక్షులు, సభ్యులు, జిల్లా పరిధిలోని తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు కలెక్టర్ కు పుష్పగుచ్ఛాలు అందజేశారు.



## నరసింహుని సన్నిదిలో జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ పూజలు

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని జగిత్యాల జిల్లా ఎస్పీగా నూతనముగా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ మంగళవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలతో వారికి స్వాగతం పలికారు. వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు అశ్విన్ కుమార్ , వంశీకృష్ణ , ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, బుగ్గారం ఎస్సై లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహాలక్ష్మి నరసింహ మహా యజ్ఞం

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ మహాలక్ష్మీ నరసింహ మహా యజ్ఞం మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనల మేరకు ఈ మహా యజ్ఞాన్ని నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే శ్రీమాన్ భాగవతుల వంశీకృష్ణమాచార్య స్వామి హైదరాబాద్ వారి పర్యవెక్షణలో నేరెళ్ల శ్రీనివాసచార్యులు, ఉప ప్రధాన అర్చకుల నంబి శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకుల పర్యవేక్షణలో అనుబంధ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటల నుండి దేవాలయములో ప్రత్యేక అభిషేకములు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరిండెంట్ ద్యావళ్ళ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నివారించండి

**-బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలి**
**-ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో రాజకీయ జోక్యం తగ్గించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 సైట్ ఆఫీస్ వద్ద జరిగిన గేట్ మీటింగ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనియన్ సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్ అధ్యక్షతన, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది. పర్మినెంట్ వేజ్ బోర్డు సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ గతంలో మాదిరిగానే సింగరేణిలో మితి మీరిన రాజకీయ జోక్యం పెరిగిపోయిందని అన్నారు. దీనిని అరికట్టాలని అన్నారు. గుర్తింపు సంఘంకు అధికార పత్రంను వెంటనే అందించలని డిమాండ్ చేశారు. స్ట్రక్చర్ కమిటీలు నిర్వహించేలా ఏర్పాటు చేయాలని తద్వారా పెండింగ్ లో ఉన్న అనేక కార్మిక సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని అన్నారు. కోల్



ఇండియా మాదిరిగా సింగరేణిలో కూడా పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ చేయాలని, పాత పద్ధతిలో మాదిరిగానే ప్లేడేలు పీహెచ్డీలు ఇవ్వాలని, సీఎంపిఎఫ్ స్లిప్పులను వెంటనే అందించాలని అన్నారు. సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈపి ఆపరేటర్ల గ్రేడ్ ల ప్రమోషన్ల విషయంలో డి టూ బి గ్రేడ్ల ఖాళీలతో సంబంధం లేకుండా ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందని అన్నారు. గుర్తింపు కార్మిక సంఘం గా ఈ ఐదు నెలల వ్యవధిలో మేనిఫెస్టోలో పెట్టిన డిపెండెంట్ వయసు 30 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని, కార్పొరేట్ శాలరీ అకౌంట్ ద్వారా దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదంలో ఫ్యాటల్ జరిగితే కోటి రూపాయల ఎక్స్గ్రేషియా బ్యాంకు ద్వారా ఇప్పించుటకు ఒప్పందం చేయడం జరిగిందని, రామగుండం రీజియన్ లో కార్మికులకు తాగునీటి సౌకర్యం కోసం రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, హౌస్ బిల్డింగ్ లోన్ లో రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్ పెంచుతూ, ఎప్పుడు అప్లై చేసుకున్న ఎలిజిబుల్ అయ్యేలా సర్కులర్ పెంచడం జరిగిందని, మెడికల్ అన్ఫిట్ అయిన సూపర్వైజర్ స్టాఫ్ కి సర్ఫేస్ లో సూటేబుల్ జాబ్ ఇప్పించడం జరిగిందని అన్నారు.ఏది ఏమైనా కార్మిక వర్గానికి అండగా ఎర్రజెండా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉంటుందని మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి డిమాండ్ కూడా పరిష్కరించి కార్మిక వర్గానికి అండగా కొత్త గనులు సాధించి సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో ముందుంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కే.వెంకటస్వామి, ఏ.ఎల్.పి సెక్రటరీ గంగాధర్, వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ అమరకొండా పోచం, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ లు, ఇన్చార్జులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, డెలిగేట్స్ పాల్గొన్నారు.

## వాడివేడిగా బొమ్మనపల్లి గ్రామసభ

**సూర్య చిగురుమామిడి**



చిరుమామిడి మండలం బొ మ్మనపల్లి గ్రామంలో మంగ ళవారం గ్రామసభను కార్యద ర్శి రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామపం చాయతీ కార్యాలయంలో ప్రారంభమైన గ్రామసభలో గ్రామ ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో బొమ్మనపల్లి గ్రామ ప్రత్యేక అధికారి వినయ్ సాయి గ్రామసభకు హాజరు కాకపోవడం తో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ఎవరిని సంప్రదించాలంటూ ప్రశ్నించారు. గ్రామంలో జరగాల్సిన పలు అభివృద్ధి పనులు ప్రత్యేక అధికారి నిర్లక్ష్యం వలన జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులను అరికట్టడానికి చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ ఉపకారవేతనాలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ముగ్గురు జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు %చీవీమీ% ఎంపికైనట్లు ప్రిన్సిపల్ దాసరి నవీన్ తెలిపారు. స్కాలర్షిప్ కు ఎంపికైన సహస్ర, వైష్ణవి, ధర్మ తేజ లకు అభినందనలు తెలియజేశారు.ఎంపికైన విద్యార్థులకు సంవత్సరంకు 12000 చొప్పున నాలుగు సంవత్సరాలు 48000 రూపాయలు అందుతాయని తెలియజేశారు. ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా ఈ ఫలితాలను సాధించినట్లు తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన హెూంగార్డుకు వెల్ఫేర్ ఫండ్ చెక్కు అందజేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సంపత్ అనే హెూంగార్డ్ గత జనవరి నెలలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు.శస్త్రచికిత్స అనంతరం ఇటీవలే కోలుకున్నాడు. కోలుకున్న సంపత్ కు మంగళవారంనాడు అడిషనల్ డీసీపీ శాంతిభద్రతలు ఏ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా హెూమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి పదివేల రూపాయల చెక్కును అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. హెూమ్ గార్డ్స్ రజనీకాంత్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతి చిలకకు అందలం

**- వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు**
**- ఒక్కటైనా ఉపాధి హామీ కూలీలు**
**-ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం కోసం వినతి పత్రం అందజేత..**

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఏర్దండి గ్రామంలో ఉపాధి హామీ కూలీలంతా ఒకటై గతంలో సస్పెండ్ అయిన అతనికి ఫీల్డ్అసిస్టెంట్ గా ఆర్డర్స్ ఇవ్వడాన్ని వ్యతిరే కించారు. గతంలో అక్రమా లకు,అవినీతికి పాల్పడి బాత్రూండబ్బులు రావాలన్నా, ఇంకుడుగుంతడబ్బులు రావాలన్నా,కొత్తగా జాబుకార్డు సృష్టించాలన్న లంచంఇవ్వాలని వసూళ్లుచేసిన గత ఫీల్డ్ అసిస్టెంట్ భాష తప్పిదాలను అప్పటి కలెక్టర్ శరత్ కుమార్ గుర్తించి వెంటనే సస్పెండ్ చేశారని,తర్వాత ఆబాధ్యతలను సీనియర్ మేట్ గా గుజ్జేరి సుభాష్ అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా ఉపాధిహామీ పనులను ముందుకుతీసుకెళ్లాడని ఉపాధికూలీలు తెలిపారు.సుభాష్ పనివిధానానికి సహకారంగా గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామసభలో చర్చించి భవిష్యత్తులో ఫీల్డ్ అసిస్టెంట్ గా అవకాశం ఉంటే సక్రమంగా విధులు నిర్వహిస్తున్న సుభాష్ కే సహకరిస్తామని తీర్మానంకూడా జారీచేశామని తాజామాజీ పాలకవర్గం తెలిపారు. గ్రామానికి స్వచ్ఛత అంశంలో అవార్డు రావడంలో సుభాష్ తనవంతు పాత్ర పోషిం చాడని తాజామాజీ ఉపసర్పంచ్ శేఖర్ తెలిపారు.ఇంతశ్రద్ధతో పనిచేసే సుభాష్ ను కాదని అవినీతికిపాల్పడే భాషకు బాధ్యతలు అప్పజెప్పడం సబబుకాదని,భాష విధుల్లోకివస్తే పనుల్లో జాప్యంకలగడం,అవినీతి మొదల వడం ఖాయమని,భాష విధుల్లోకివస్తే పనులుచేయబోమని ఉపాధిహామీ కూలీలు అంతాకలిసి భాషను విధుల్లోకి తీసుకోవద్దని స్వీయసంతకాల సేకరణచేసి సెక్రెటరీకి అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రామ యువజనసంఘాలు,మహిళా సంఘాలు,అన్ని రాజకీయపార్టీల నాయకులు,ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన ఏఎస్సై కిషన్ కుటుంబానికి భద్రత ఎక్సగ్రేషియా చెక్కు అందజేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై కిషన్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. మంగళవారంనాడు అడిషనల్ డీసీపీ శాంతిభద్రతలు ఏ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా భద్రత నుండి అందిన ఎక్సగ్రేషియా మొత్తం ఎనిమిది లక్షల రూపాయల చెక్కును మృతుడి భార్య లక్ష్మీ కి అందజేసారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ప్రథమ లక్ష్యం

**- ఎస్పీ అశోక్ కుమార్**
**- జగిత్యాల నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ అశోక్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా గానియమించబడిన అశోక్ కుమార్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పా గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికుని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

## జిల్లా అభివృద్ధిపై సమీక్షించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝాను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. బదిలీల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్గా సందీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారితో కొద్దిసేపు జిల్లా అభివృద్ధిపై సమీక్షించారు.సుమారు అన్ని శాఖలపై సమగ్రంగా సమీక్షించారు.రానున్న రోజుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను ఏ విధంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలో దిశా నిర్దేశం చేశారు.అనంతరం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ప్రజల వినతులను స్వీకరించి తక్షణం అమలయ్యే పనులపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అయోధ్య బాలరాముని దర్శనం

**సూర్య పెద్దపల్లి రూరల్**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని అయోధ్య బాల రాముడు, కాశీ విశ్వనాథ స్వామిని పెద్దపల్లి మండలం పెద్దకల్వలకు చెందిన భక్తులు దర్శించుకున్నారు. జ్యోతిర్లింగాల్లో ఒక్కటైన కాశీ విశ్వనాథ స్వామి గా దర్శనమిచ్చే పరమశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారిలో భక్తులు వోడినల రమేష్, శ్రీనివాస్, దేవనంది సదయ్య, ఉప్పు సతీష్, కుమార్, నరేష్ లు ఉన్నారు.

## మిషన్ భగీరథ నీరు మాకొద్దు

**- గ్రామ కార్యదర్శికి వినతి పత్రం**

**సూర్య ముత్తారం**



మిషన్ భగీరథ నీరు మాకొద్దని ముత్తారం గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేసిన మహిళలు. ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టగా అధికారుల పర్యవేక్షణ లోపం పైపులైన్ల అస్తవ్యస్తంతో కలుషిత నీరు వస్తుందని అలాంటి మిషన్ భగీరథ నీరు మాకు వద్దని ముత్తారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కు మహిళలు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ఏర్పాటు చేయకముందు గ్రామ గ్రామాన ట్యాంకుల ద్వారా మానేరు నీరును అందించేవారు. ఎప్పటికప్పుడు ట్యాంకులను శుభ్రం చేస్తూ గ్రామపంచాయతీ సిబ్బంది పర్యవేక్షణతో స్వచ్ఛమైన మానేరు నీరును అందించేవారన్నారు. ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న నీరు కలుషితమై వస్తుందని మాకు ఎప్పటిలాగే మానేరు నీరు అందించాలని కార్యదర్శి సంతోష్ కి ఇచ్చిన వినతిపత్రంలో మహిళలు కోరడం జరిగిందన్నారు. మానేరు నీరు అందించడం మా పరిధిలో లేదని ఈ సమస్యను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని పై అధికారుల సూచన మేరకు నీరందించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి తెలిపినట్టు గ్రామ మహిళలు తెలిపారు.